# సిపిఆర్‌పై పోలీసులకు డిఎస్‌పి అవగాహన

**జహీరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** ప్రమాదాల సమయంలో క్షతగాత్రులు ప్రాణాలను కాపాడటంలో సిపిఆర్ పాత్ర కీలకమని జహీరాబాద్ డిఎస్‌పి రఘు పేర్కొన్నారు. మంగళవారం జహీరాబాద్ పోలీసు ఠాణా పరిధిలో రాష్ట్ర రోడ్డు సేఫ్టీ ఆర్ఐ వైవి ప్రతాప్, ఈఎంఆర్ఐ ప్రతినిధి జావేద్‌ల ఆధ్వర్యంలో కార్డియో పుల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్)పై పోలీసులకు, ఆయా శాఖల అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి రఘు మాట్లాడుతూ ప్రమాదాల జరిగిన సమయాల్లో మనిషి గుండె స్తంబించినప్పుడు, ఊపిరి తిత్తులతో శ్వాస తీసుకోవడం సమస్యగా మారుతుందని, అప్పుడు హృదయ, శ్వాసకోశ పునరుజ్జీవ చర్య చాలా కీలకంగా పనిచేస్తుందన్నారు. గుండె తిరిగి పనిచేసే విధంగా సిపిఆర్ ఉపయోగపడుతుందన్నారు. సిపిఆర్ ప్రక్రియ ఎలా చేయాలా అన్నదానిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, అందుకే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సహీరాబాద్ సిఐ తోట భూపతి, ఎస్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# పెదనాన్ననను హత్య చేసిన తనయుడు

**-వేరు వేరుగా తల, మొండెం...తలతో గ్రామంలో సంచారం**

**ఝరాసంగం, మార్చి 28, ప్రభాతవార్త:** ఆస్తి తగాదాలతో ఓ వృద్ధుడిని హత్య చేసి తల మొండెంను వేరువేరుగా పారేసిన సంఘటన సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ గ్రామంలో మంగళవారం జరిగింది. జహీరాబాద్ రూరల్ సిఐ నోముల వెంకటేశ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన బండబీది చంద్రయ్య(60) సోదరుడి కుమారుడు రాకేష్‌తో కొంతకాలంగా భూతగాదాలు నెల కొన్నాయి. పాతకక్షలను దృష్టిలో పెట్టుకుని అవకాశం కోసం ఎదురుచూసిన రాకేశ్ మంగళవారం చంద్రయ్యను హత్య చేసి తల మొండెంలను వేరు వేరుగా చేసి తలను సంఘటన స్థలం నుంచి 3 కిలో మీటర్ల దూరంలో పెట్రోల్ పంప్ వద్ద పారేశాడన్నారు. తలను చేతపట్టుకుని గ్రామంలోని ఆయా వీధుల గండా తిరిగాడటంలో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. హత్య చేయడమే కాకుండా రాకేష్ ఫేస్ బుక్‌లో ఆప్‌లోడ్ చేశాడన్నారు. ఈ మేరకు ఝరాసంగం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నోముల వెంకటేశ్ వివరించారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్

## 'పది' పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లాలో 69 పరీక్షా కేంద్రాలు**

**పరీక్ష రాయనున్న 10,700 మంది విద్యార్థులు : డిఇవో రాధాకిషన్**

**పెద్దశంకరంపేట, మార్చి 28 ప్రభాతవార్త:** జిల్లాలో ఏప్రిల్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు పకడ్బంధీ ఏర్పాట్లు చేశామని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ తెలిపారు. మంగళ వారం పెద్దశంకరంపేటలోని బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 69 పరీక్షా కేంద్రాల్లో 10,700 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంతోపాటు పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరంతర విద్యుత్,ఫర్నీచర్, మరుగు దొడ్లు, తాగునీరు, వైద్యశిబిరాలు కల్పించడం జరుగుతుందని వివరించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పరీక్షలకు సమయానికి హాజరయ్యే విధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలుచేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా హాల్‌లోని ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫోన్‌లను అనుమతించవద్దన్నారు. అలాగే జిరాక్స్ సెంటర్లను మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి బుచ్చానాయక్, ప్రధానోపాధ్యాయులు సుజాత, విఠల్, రాజేశ్వరరావు, విజయ్‌కుమార్, రాంచంద్రాచారి, ఎమ్మార్సీ సిబ్బంది సంపత్‌రెడ్డి, సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

**రంగంపేట జడ్‌పిహెచ్ పాఠశాలను సందర్శించిన డిఇవో...**

**కొల్చారం, మార్చి 28 ప్రభాతవార్త:** ఏప్రిల్ 3 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యాధికారి రాధాకిషన్ తెలిపారు. మంగళవారం కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టీలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ విలేకరులతో మాట్లాడారు. రంగంపేటలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో మొత్తం కలిపి రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన వసతుల కల్పనకకు ప్రత్యేక చర్యలు తీసుకునేలా అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రధానంగా త్రాగునీటి వసతి కల్పన, మరుగు దొడ్లను అందుబాటులోకి తీసుకురావడం, పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. అలాగే మన ఊరు మన బడి కింద కొనసాగుతున్న పాఠశాలల పనులను త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎంసీ కమిటీలను ఆదేశించినట్లు తెలిపారు. విద్యాధికారి వెంట పాఠశాల హెచ్ఎం ఖాజా అలీ, ఉపాధ్యాయులు అన్నారు.

## కలక్టరేట్ వద్ద రైతుల నిరసన

**కంది, మార్చి 28, ప్రభాతవార్త:** మండలంలోని ఎర్దనూర్ గ్రామానికి చెందిన రైతులు మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన రైతులకు గతంలో ప్రభుత్వం అందచేసిన భూములను మైనింగ్ కంపెనీలకు కేటాయించడంతో రైతులు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం గ్రామ రైతులు జి లక్ష్మి, పోచమ్మ, ఎన్ బాలమణి, పి లక్ష్మి, కె శివమ్మ, బి లక్ష్మి, ఎస్ పోచమ్మ, పి యాదమ్మ జిల్లా కలెక్టర్‌కు తమ సమస్యను విన్నవించుకునేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో రైతులు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు.

**పేపర్ లీకేజీ ఘటనపై చర్యలు తీసుకోకపోతే**

## బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అడ్డుకుంటాం

**మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన ఎబివిపి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



ఎబివిపి కార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

టిఎస్‌పిఎస్‌సి లీకేజ్ ఘటన నిరసిస్తూ ఎబివిపి రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఉమ్మడి మెదక్ జిల్లా ఎబివిపి నాయకులు మంగళవారం జిల్లా కేంద్రంలోని మంత్రి హరీష్‌రావు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా విభాగ్ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి లీకేజీపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఒక వ్యవస్థ మొత్తం తప్పు చేస్తే కేవలం ఇద్దరే తప్పు చేశారని మంత్రి కెటిఆర్ వ్యాఖ్యాలు చేయడం సరికాదన్నారు. ఘటనలో బిఆర్ఎస్ నాయకుల హస్తం ఉందని ఆరోపించారు. పేపర్ లీకేజీ సంఘటనపై మంత్రి హరీష్‌రావు స్పందించకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి అనితరామచంద్రన్‌పై ఎందుకు ప్రభుత్వం విచారణ జరపడం లేదన్నారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అపలేరన్నారు. పేపర్ లీకేజీ ఘటనపై చర్యలు తీసుకోకపోతే బిఆర్ఎస్ ప్రజాప్రతినిధు లను అడుగడుగున అడ్డుకుంటామన్నారు. కార్యక్రమంలో శశికాంత్, అకాష్, అదిత్య, లక్ష్మీపతి, సంజయ్, రాకేష్, ప్రశాంత్, ప్రసాద్ పాల్గొన్నారు.

## నేడు మంత్రి హరీష్‌రావు రాక

**గజ్వేల్, మార్చి 28 (ప్రభాతవార్త):** రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్, బస్‌బే నిర్మాణానికి భూమి పూజ చేయడానికి విచ్చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజ్ఞాపూర్ ప్రజల దశాబ్దాల చిరకాల కోరికను మంత్రి హరీష్‌రావు నెరవేరుస్తున్నారని, బస్టాండ్ నిర్మాణంతో ప్రజ్ఞాపూర్ దశదిశ మారుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ పాలకవర్గం, కో-ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు.

# అగ్నిప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, మార్చి 28 ప్రభాతవారర్త:** అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులకు సూచించారు. వేసవికాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, దీనిని నివారించేందుకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అగ్నిప్రమాదాల నివారణ, వేసవి దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తూప్రాన్,మనోహరాబాద్, చేగుంట, చిన్న శంకరంపేట, శివ్వంపేట మండలంంలో పరిశ్రమల అధికంగా ఉన్నాయని, మిగతా ప్రాంతాలలో కూడా చిన్నచిన్న పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా చెక్‌లిస్టల ప్రకారం యాజమాన్యం అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారా, లేదా పరిశీలించి, లేకపోతే నోటీసులు ఇచ్చి వారంరోజుల్లోగా ఫైర్ సేఫ్టీ ప్రమాణాలుపాటించేలా తగు ఆదేశాలివ్వాలని అగ్నిమాపక అధికారికి సూచించారు. పరిశ్రమల్లో సేఫ్టీ ప్రమాణాలు పరిశీలించుటకు, వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి సీఎస్ఆర్‌నిధులు జిల్లా కలెక్టర్ ఖాతాకు ఇచ్చేలా ఏడీ మైన్స్, జిల్లా పరిశ్రమల అధికారి నేతృత్వంలో అగ్నిమాపక, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పరిశ్రమలశాఖ అధికారులతో రెండు బృందాలను ఏర్పాటు చేశామని, ఆ బృందాలు పరిశ్రమల యాజమాన్యాలకు ముందుస్తుగా సమాచార మిస్తూ అన్ని పరిశ్రమలను తనిఖీలు చేసి వారం రోజుల్లోగా నివేదికఅందించాలని సూచించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో గృహ సముదాయ ప్రాంతాలను, అపార్ట్‌మెంట్స్, దుకాణ సముదాయాలు, సినిమా హాళ్ల తదితర ప్రాంతాల జాబితాను రూపొందించి అగ్నిమాపక శాఖ సహకారంతో ఫైర్ సేఫ్టీ ఆడిట్ చేయాలని మున్సిపల్ కమీషనర్లకు సూచించారు. సెల్లార్, గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఎలాంటి వాణిజ్య కార్యకలాపాలు జరగకుండా, విస్ఫోటనం కలిగించే వస్తువులు లేకుండా చూడాలని, దుకాణాల్లో పెట్రోల్, డీజిల్ వంటిని స్టోరేజ్ లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని, గ్రామాలలో వేసవిలో నీటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని, అవసరమైతే వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో ఉపాధి హామీ పనుల సమయం పని వేళల్లో అవసరమైన మార్పులు చేయాలని, పనులు జరిగే ప్రదేశంలో తాగునీరు. నీడ, ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు వహించాలన్నారు. నర్సరీల్లో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీవోకు సూచించారు. ఈ సమావేశంలో అగ్నిమాపక అధికారి గౌతమ్, జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణమూర్తి, డీఆర్‌డీవో శ్రీనివాస్, డీఈవో రాధాకిషన్, ఏడీ మైన్స్ జయరాజ్, ఇన్స్‌పెక్టర్ ఆఫన ఫ్యాక్టరీస్ లక్ష్మీకుమారి, జిల్లా సంక్షేమాధికారి బ్రహ్మాజీ, మున్సిపల్ కమీషనర్ జానకిరామ్‌సాగర్, ఆర్డీవో సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# బిటిరోడ్లుగా మారుతున్న మట్టి రోడ్లు

**సిద్దిపేట జడ్‌పి చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ**



రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

**చిన్నకోడూరు, మార్చి 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మట్టి రోడ్లన్నీ బీటీ రోడ్లుగా మారుతున్నాయని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు.మండల పరిధిలోని రామంచ గ్రామంలో రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఎంపిపి కూర మాణిక్యరెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రం చుట్టూ నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. రోడ్డు నిర్మాణానికి రూ. 5లక్షల మంజూరు చేసినట్లు తెలిపారు.రైతుల ఇబ్బందులు తొలిగించడానికే రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. రైతు సంక్షేమానికి సర్కారు కృతనిశ్చయంతో పనిచేస్తుందన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుకుల కృతజ్ఞతలు తెలిపారు.

**రాష్ట ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి...**

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండలపరిధిలోని ఇబ్రహీంనగర్ మోడల్ స్కూల్ అవరణలో బాలికల వసతిగృహంలో మంగళ వారం విద్యార్థుల మేస్‌ను ఎంపిపి కూర మాణిక్య రెడ్డితో కలిసి అమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్య అలవాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపాలన్నారు. అయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు వనితరవీందర్‌రెడ్డి, కనకరాజు, కుంటయ్య, రామచంద్రం, సంతోషి విక్రమాదిత్య, లక్ష్మీ యాదవ రెడ్డి, ఎర్ర పర్శయ్య, మురళి, నర్సింగరావు, అల్వాల నర్సయ్య, డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడివో శ్రీనివాస్, సర్పంచ్ సుభాష్‌గౌడ్, జ్యోతిచంద్రం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

### నేడు మండలంలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

### హాజరు కానున్న మంత్రి హరీష్‌రావు

**నంగునూర్, మార్చి 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నంగునూర్ నల్లపోచమ్మ దేవాలయం అవరణలో ఈనెల 29న జరిగే బిఆర్ఎస్ పార్టీ అత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అనుగొని లింగంగౌడ్, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర అయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం సిద్దన్నపేట బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ప్రజల అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వామన్నారు. రైతుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల అత్మీయ సమ్మేళానికి మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పాల్గొంటారని తెలిపారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందన్నారు. అత్మీయ సమ్మేళానికి సుమారు 6 వేల మంది హాజరు కానునన్నట్లు తెలిపారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మల్లయ్య, వెంటకరెడ్డి, పురేందర్, మైపాల్‌రెడ్డి, కిష్టరెడ్డి, నాగేంద్రం, తిరుపతి, బాబు, లక్ష్మారెడ్డి, మల్లేశం, వేణుచక్రవర్తి, మల్లేశం, రాజుగౌడ్, సర్పంచ్‌లు బిక్షపతి నాయక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### రంగనాయకస్వామి దేవాలయ భూములను కాపాడాలి

**మర్కుక్, మార్చి 28 (ప్రభాతవార్త):** మండలంలో ఉన్న రంగనాయకస్వామి దేవాలయ భూములు కొన్ని కబ్జాకు గురయ్యాయని, మరికొన్ని భూముల మధ్య నుండి కొంత మంది సొంత పొలాలకు రోడ్లు వేసుకొని వాడుకుంటున్నారని మండల బిజెపి అధ్యక్షుడు తొడుపునూరి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబ్జాకు గురైన భూములలో హద్దులువేసి కాపాడాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, ప్రవీణ్‌కుమార్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, ఏగొండ, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

# దివ్యాంగులకు దిక్సూచి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**మంత్రి హరీష్‌రావు**

**పటాన్‌చెరు, మార్చి 28 ప్రభాతవార్త:** సమాజంలో అత్యంత వివక్షతకు, అపహాస్యాలకు,అవమానాలకు, అన్యాయాలకు పీడనకు గురవుతున్న దివ్యాంగులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దిక్సూచిగా మారారు. గడప దాటాలంటే మరొకరి సహాయం కావలసిన దుస్థితి నుండి సొంతంగా తమ సొంత వాహనంపై వెళ్లేలా అండగా నిలిచారు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి. మంగళవారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో 250 మంది దివ్యాంగులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఏ కార్యక్రమం చేపట్టిన సంచలమేనన్నారు. దివ్యాంగుల కోసం 3 కోట్ల రూపాయలతో 250 ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రజలందరూ ఎమ్మెల్యే జీఎంఆర్‌ను గుండెల నిండా ఆశీర్వదించాలని కోరారు. ఒకవైపు నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతూ మరో వైపు సామాజిక సేవా కార్యక్రమాలతో పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని కితాబునిచ్చారు. సీఎం కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వికలంగులకు 3,000 రూపాయల పెన్షన్ అందిస్తూ వారు జీవితాల్లో కొత్తవెలుగును నింపుతున్నారని అన్నారు. సమున్నత లక్ష్యంతో అందించిన ద్విచక్ర వాహనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్ముకూడదని మంత్రి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే జీఎంఆర్ విజ్ఞప్తి మేరకు త్వరలోనే ముఖ్యమంత్రితో చర్చించి సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. 250 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులకు త్వరలో సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పటాన్‌చెరులోని పోలీస్‌స్టేషన్ నుండి లయన్స్ ఇండస్ట్రీస్ వరకు 10 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించ తలపెట్టిన పైపులు నిర్మాణ పనులకు మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేశారు. వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా 250 మంది దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయడం పట్ల ఎమ్మెల్యే జీఎంఆర్‌కు వికలాంగుల సంస్థ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. వికలాంగుల కార్పోరేషన్ తరపున ప్రతి సంవత్సరం పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించడంతో పాటు స్వయం ఉపాధి అందించేందుకు రుణాలు అందిస్తున్నామని తెలిపారు. శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల కోసం ద్విచక్ర వాహనాల పంపిణీచేయడం గొప్పకార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జయపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతి నిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



శివ్వంపేటలో రికార్డులను పరిశీలిస్తున్న కమిషనర్ శ్వేతామహంతి

## శివ్వంపేట ఆసుపత్రిని తనిఖీ చేసిన కమిషనర్ శ్వేతా మహంతి

**శివ్వంపేట, మార్చి28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ శ్వేతా మహంతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, డీఎంహెచ్‌వో చందు నాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయ నిర్మల, శివ్వంపేట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మహిళా ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. పాత రికార్డులను తొలగించి కొత్త రికార్డులు నమోదు చేయాలని సూచించారు. మహిళలకు యూరిన్ పరీక్షలు ఎందుకు చేయడం లేదని ఆమె ఆరోగ్య సిబ్బందిని ప్రశ్నించారు. ప్రతి వారం వంద మంది మహిళలకు పరీక్షలు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ప్రతి మహిళ డాటాను ట్యాబ్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ హరికృష్ణ శ్వేతా మహంతితో మాట్లాడుతూ శివ్వంపేట ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని, ప్రస్తుతం ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు సాయిసౌమ్య, సంధ్య సిబ్బంది ఉన్నారు.

## రాహుల్‌గాంధీపై అనర్హత వేటు సిగ్గుచేటు

**-సత్యాగ్రహ దీక్ష చేపట్టిన జశ్వంత్‌రెడ్డి**



జశ్వంత్‌రెడ్డికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేస్తున్న అజ్గర్

**గజ్వేల్, మార్చి 28 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం సిగ్గుచేటని పిసిసి డెలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తా వద్ద రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా ఒక్కరోజు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు దీక్షలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్రమోడి పాలన అంతమొందించే సమయం ఆసన్నమైందన్నారు. దేశ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడంతో బిజెపి పని ఖతం అయ్యిందన్నారు. సిఎం కెసిఆర్ రాహుల్‌గాంధీపై అనర్హత వేటుపై మాట్లాడడం మంచిదే అయినప్పటికీ బిజెపి, బిఆర్ఎస్‌లు రెండూ ఒక్కటేనని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తామన్నారు. సిఎం కెసిఆర్ పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, రానున్నరోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కేంద్రంలో మోడి పాలన కార్పోరేట్ వ్యవస్థకే పెద్దపీట వేస్తున్నారని, అనగారిన వర్గాల ప్రజలను పట్టించుకోవడంలేదని ఎద్దేవ చేశారు. సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు, మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు సీతారాంరెడ్డి, మర్కుక్ మండల కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, నియోజకవర్గ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ ఇన్‌ఛార్జి వీరబోయిన గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఎండి.అజ్గర్, నిజామొద్దీన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి కొప్పు రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవేందర్‌చౌదరి, నర్సంపల్లి నాగరాజు, ములుగు నదీమ్, మహ్మద్ సమీర్, దాచారం వల్లపు నర్సింలు, తీగుల్ బిక్షపతిగౌడ్, గిరిపల్లి నర్సింలు, చీలసాగర్ శ్రీకాంత్, కాయిత శ్రావణ్, ప్రకాష్, కొడకండ్ల భాను, ముత్యాలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నఘనపూర్ సీఈవోను విధుల్లోకి తీసుకోవాలి

**కొల్చారం, మార్చి28 ప్రభాతవార్త:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చిన్నఘనపూర్ సీఈవో సత్యనారాయణరెడ్డిని వెంటనే విధుల్లోకి తీసుకొని బాధ్యతలు అప్పగించాలని చిన్నఘనపూర్ సహకార సంఘం రైతులు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీసీవో కరుణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చిన్నఘనపూర్ సహకార సంఘం సీఈవోగా కొనసాగుతూ వస్తున్న సత్యనారాయణరెడ్డిని పాలక మండలి సభ్యులు ఏకపక్ష నిర్ణయంతో సీఈవోను విధుల నుంచి తొలగించారని తెలిపారు. గత మూడు నెలల క్రితం జిల్లా డీసీసీబీ అధికారులు సత్యనారాయణ రెడ్డిని తిరిగి సీఈవోగా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారన్నారు. అధికారుల ఆదేశాలను ఏ మాత్రం పట్టించుకోని కొందరు పాలక మండలి సభ్యులు విధుల్లోకి రాకుండా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. రైతులకు అన్ని వేళలా సహాయ సహకారాలు అందించే సీఈవో సత్యనారాయణరెడ్డిని ఇప్పటికైనా విధుల్లోకి తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన డీసీవో కరుణ సంఘాన్ని సందర్శించి సమస్యను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం మెదక్ కలెక్టరేట్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని చిన్నఘనపూర్ సీఈవో సత్యనారాయణరెడ్డి రైతులతో కలిసి తనను విధుల్లోకి తీసుసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## బాలికను వేధించిన కేసులో వ్యక్తికి మూడేళ్ల జైలుశిక్ష

**కొండపాక, మార్చి 28, ప్రభాతవార్త :** సిద్దిపేట ఎడిజె కోర్టులో ఫోక్సో కేసులో మంగళవారం నేరస్తునికి 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ॥ 3వేల జరిమానా విధించినట్లు కుకునూరుపల్లి ఎస్సై పుష్ప రాజ్ తెలిపారు. వివిరాలు గిరాయిపల్లి గ్రామానికి చెందిన పొర్ల జయరాం ఫిబ్రవరి 2019న 3వ తేదీన కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ప్రేమిస్తున్ననని వేధిస్తున్నడని బాలిక(17) ఫిర్యాదు చేయసిందన్నారు. అప్పటి ఎస్సై పరమేశ్వర్ కేసు నమోదు చేసి విచారణ జరిపి అతనిని జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించారని తెలిపారు. సిద్దిపేట ఒకటవ ఎడిజె కోర్టులో అప్పటి నుండి కేసు నడువగా సాక్షలను పరిశీలించిన న్యాయమూర్తి ఎం. భవాని మంగళవారం నేరం రుజువైనందున అతనికి 3 యేండ్ల జైలు శిక్షతోపాటు 3 వేల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేత పిపి వెంకట లింగం కేసు వాదించి గెలిచినందుకుగాను, కోర్టు కానిస్టేబుళ్ల లావణ్య, రవిరాజు, రఘు, లిజనింగ్ ఎస్సైఐ స్వామిదాస్, హెడ్ కానిస్టేబుల్ రాజమల్లు, ఇన్వేస్టిగేషన్ అధికారులను ఆమె అభినందించారు.



హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న బిజెపి నాయకులు

## బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న బిజెపి నాయకులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట రూరల్‌మండలం వెంకటాపూర్‌కు చెందిన బిజెపి యువ నాయకులు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్ అధ్వర్యంలో రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో మంగళవారం హైదారాబాద్‌లో మంత్రి స్వగృహంలో అ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బిజెపి నుంచి బిఆర్ఎస్‌లో చేరిన యువతకు మంత్రి హరీష్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. బిజెపికి చెందిన యువత బొల్లం వెంకటేష్, గుండాల లింగం, బచిగాని హరికృష్ణ, గోపని వపన్‌కుమార్, తరిగొప్పుల అజయ్, తరిగొప్పుల ప్రశాంత్, బొలగం శివ, పల్లపు నరేష్, నవీన్‌తేజ, మామిడాల అభి, కుంచం శ్రీకాంత్ తదితరులు బిజెపికి రాజీనామా చేసి మంత్రి సమక్షంలో బిఅర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బిఅర్ఎస్‌వి నాయకులు కుంచం రాజు, కుంచం రమేష్, మహేష్, బాబు, పరమేశ్వర్, యాదగిరి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**హుస్నాబాద్ రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :** కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. మంగళవారం 20వ వార్డులోని కంటి వెలుగు శిబిరాన్ని కౌన్సిలర్ వాల సుప్రజనవీన్‌రావుతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న ప్రతీ ఒక్కరు ఈ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పరీక్షల కోసం వచ్చేప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆర్పిలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుండె చప్పుడు సిఎం కెసిఆర్

**-ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్**



సిఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, మార్చి 28 (ప్రభాతవార్త):** పేదల సంక్షేమం కోసమే సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారని గజ్వేల్ మార్కెట్‌కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన పథకాలు పేద ప్రజలకు వరంలాంటిదన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే సిఎం కెసిఆర్ సంకల్పమని, ఆయన నేతృత్వంలోనే వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి ఆనందం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, మాజీ కో-ఆప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, నాయకులు బుచ్చిరెడ్డి, కిష్టారెడ్డి, బాలయ్య, సంజీవరెడ్డి, భూపతి పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి**

**మర్కుక్, మార్చి 28 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని ఈనెల 29వ తేదీ బుధవారం ఎర్రవల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి బోడకుంట్ల వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ దేవేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్‌లు జహంగీర్, మాదాసు శ్రీనివాస్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశానికి మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

## ఆర్ఎంపి, పిఎంపిల వృత్తి ధర్మాన్ని రక్షించండి .... !

**-ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను వేడుకున్న ఆర్ఎంపి,పిఎంపిలు**



ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్, మార్చి 27,ప్రభాతవార్త :** పల్లెల్లో ప్రజలకు చేరువగా ఉంటూ ఆపదలోఆదుకుంటూ సేవలందిస్తున్న ఆర్ఎంపి,పిఎంపి వైద్యులను ప్రభుత్వ పక్షాన తమ వృత్తిధర్మాన్ని రక్షించాలని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంత ఆర్ఎంపి,పిఎంపి వైద్యులు హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్‌ను వేడుకున్నారు. గతంలో తమకు అనుకూలంగా చేయూతనిచ్చే విధంగా విడుదల చేసిన జివోకు అనుగుణంగా ప్రభుత్వ వైద్యశాఖలో సంవత్సరం పాటు శిక్షణతో తర్ఫీదు పొందామని వారు వివరించారు. దీంతో జీవనోపాధి నిమిత్తం తాము ఆపదలో ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నామని తమగోడును వెళ్ళబోసుకున్నారు. నియోజకవర్గవ్యాప్తంగా సుమారు 550 మంది ఆర్ఎంపి,పిఎంపి వైద్యవృత్తిని జీవనోపాధిగా చేసుకుని బతుకులీడుస్తున్నారని ఈ మేరకు ప్రభుత్వం తమకు అండగా నిలుస్తూ రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ మండలంకు చెందిన సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, కోహెడ మండల ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సంఘం అధ్యక్షులు ఈ రామచంద్రం, హుస్నాబాద్ మండల ఆర్ఎంపి వైద్యుల సంఘం అధ్యక్షులు గీకురు వెంకటేశం, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు డి దేవేందర్‌రెడ్డి, భీమదేవరపల్లి అధ్యక్షులు శ్రీనివాస్, అక్కన్నపేట మండల అధ్యక్షులు సత్యనారాయణ, చిగురుమామిడి మండల అధ్యక్షులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలు మనోధైర్యాన్ని కోల్పోవద్దు : ఎమ్మెల్యే

**హుస్నాబాద్, మార్చి 27,ప్రభాతవార్త :** హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో మంగళవారం కురిసిన అకాల వర్షానికి హుస్నాబాద్ మండలం మీర్జాపూర్, అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి, ఇప్పలపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్‌కుమార్ పరిశీలించి రైతులకు మనోధైర్యాన్ని కల్పించారు. అకాల వర్షానికి గురైమక్కజొన్న, మామిడి తోటలు దెబ్బతిన్నాయి.

## వెల్దుర్తి పిహెచ్‌సిలో జాతీయ పోషణ పక్వాడ్ పక్షోత్సవాలు

**వెల్దుర్తి, మార్చి28 ప్రభాతవార్త:** జాతీయ పోషణ పక్వాడ్ పక్షోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం చిరు ధాన్యాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పోషకాహార లోపంతో బాధపడుతున్న వారందరికి చిరు ధాన్యాల అవసరం ఎంతో ఉందని డాక్టర్ శిరీష తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉలవలు, రాగులు, కందులు, మినుములు లాంటి చిరు ధాన్యాలను తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మీ అన్నారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్లు గౌసియ, జయలత, బాలమణి, లక్ష్మీ, ఆయా గ్రామాల అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు బస్టాండ్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన

**ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



బస్టాండ్ నిర్మించే స్థలాన్ని పరిశీలిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, మార్చి 28 (ప్రభాతవార్త):**
ఆలస్యమైనా అన్ని హంగులతో నూతన బస్టాండ్ నిర్మాణానికి మంత్రి హరీష్‌రావు బుధవారం శంకుస్థాపన చేయనున్నట్లు ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రజ్ఞాపూర్ రాజీవ్‌రహదారి పక్కన బస్టాండ్ నిర్మించే స్థలాన్ని స్థానిక కౌన్సిలర్‌లు మర్కంటి వరలక్ష్మికనకయ్య, పంబాల అర్చనశివకుమార్, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, ఉప్పల మెట్టయ్యలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ ప్రజల చిరకాల వాంఛను సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు నెరవేరుస్తున్నారని, రూ.3 కోట్ల వ్యయంతో నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రి హరీష్‌రావు చేతులమీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఎనిమిది సంవత్సరాల నుండి ప్రజ్ఞాపూర్ ప్రజలు బస్టాండ్ నిర్మాణం చేయాలని గతంలో రెండుమూడు సార్లు మంత్రిని కలిసినట్లు పేర్కొన్నారు. ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణానికి రూ.3.81 కోట్లు, గజ్వేల్‌లో బస్‌బే నిర్మాణానికి రూ.2.51 కోట్లతో నిర్మించనుండగా బుధవారం ఉదయం 9.30 గంటలకు ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్, బస్‌బేల నిర్మాణం పనులకు భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీష్‌రావు భూమిపూజ చేయడం జరుగుతుందన్నారు. త్వరలో ప్రజ్ఞాపూర్ బస్టాండ్, గజ్వేల్ బస్‌బే నిర్మాణం అందుబాటులోకి వస్తాయని, గజ్వేల్ నియోజకవర్గం అన్ని హంగులతో అభివృద్ధి చెందిందన్నారు. నియోజకవర్గం రాష్ట్రానికే రోల్‌మోడల్‌గా తయారైందన్నారు. ఆయన వెంట ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, డీఈ అజయ్‌కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిబాబా, అజీమ్, హన్మంతు తదితరులు ఉన్నారు.

## మర్పడ్గలో కంటి వైద్య శిబిరం

**కొండపాక, మార్చి 28, ప్రభాతవార్త :** కంటి వెలుగు కార్యక్రమాన్ని మర్పడ్గలో మంగళవారం సర్పంచ్ రజిత ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిభిరాన్ని గ్రామస్తులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి పత్తి అంజనేయులు, వార్డు సభ్యులు మల్లేశం గౌడ్, దయాకర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మెరుగు బాల్‌నర్సయ్య, ఎంపిడిఓ రాంరెడ్డి, కార్యదర్శి, అంగన్‌వాడి టీచర్లు, ఎఎన్ఎం లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం...

## భక్తులతో కిటకిటలాడిన కళాశాల మైదానం...

**జైహనుమాన్, జైశ్రీరాం నామాలతో మార్మోగిన పట్టణం**

**రామాయంపేట, మార్చి 28, ప్రభాతవార్త :** జై హనుమాన్...జైజై హనుమాన్... జై శ్రీరాం....జైజై శ్రీరాం...నినాదాలతో రామాయంపేట ప్రభుత్వ కళాశాల మైదానం మార్మోగిపోయింది...మంగళవారం నాడు రామాయంపేట పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన సహస్ర హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం విజయవంతమైంది. ఒక్క మెదక్ జిల్లా నుండే కాకా చుట్టుపక్కల జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు, హనుమాన్ దీక్ష మాలాధారులు చాలీసా పారాయణం కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ, యజ్ఞ నిర్వాహకులు, సాంధీపని వేద గురుకులంకు చెందిన ఆచార్య వేదాకార చార్య, మాందాపురం కన్యా గురుకులం ఆచార్య సునీతి, ఆచార్య వసుధా దేవిల ఆధ్వర్యంలో కొన్ని రోజులనుండి ఈ మహోన్నత కార్యక్రమంలో బాగంగా లోక కళ్యాణార్థమై నిర్వహించిన మహాయజ్ఞంలో 108 జంటలు పాల్గొన్నాయి. ఈ సహస్ర హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం హైందవధర్మ పరిరక్షణకు నిరంతరం కృషిచేస్తున్న వివిధ మతాల స్వామీజీల సమక్షంలో నిర్వహించారు. సాయంత్రం 4గంటలనుండి రాత్రివరకు వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రముఖుల ప్రవచనాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో మహిళలు భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం లో పాల్గొన్నార. పాఠశాల విద్యార్థులు ప్రత్యేకంగా చేసిన వివిధ రకాల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విహెచ్‌పి వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుండి ఎవరికి ఇబ్బందులుకలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చాలీసా పారాయణం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో చేపట్టిన ధ్వజారోహణంతోపాటు వివిధరకాల పూలతో తయారు చేసిన హనుమాన్ విగ్రహంవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అలాగే తొగుటపీఠాధిపతి మాదవానంద సరస్వతి స్వామి, గీతా గాన ప్రవచన ప్రచారకర్త, భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ ఎల్వీ గంగాధర శాస్త్రి, విహెచ్‌పి ధర్మాచార్య కేంద్రీయ మార్గదర్శక మండలికిచెందిన సంగ్రామ్ మహరాజ్ స్వామి, బిచ్కుంద సంస్థాన్ మఠం పీఠాధిపతి సద్గురు సోమలింగ శివాచార్య మహాస్వామిలతో పాటు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, ఏఎంసి చైర్మెన్ సరాఫ్ యాదగిరి, పాక్స్ చైర్మెన్ బాదె చంద్రం, కౌన్సిలర్ గజవాద నాగరాజుతో పాటు వేలాది భక్తులు, పిల్లలు, పెద్దలు, యువతీయువకులు, విద్యార్థిని, విద్యార్థులు, పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు పాల్గొని హనుమాన్ చాలీసాను పారాయణం చేశారు. ఈ సందర్భంగా మాదవానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ విహెచ్‌పి ఆధ్వర్యంలో ఇంత పెద్దఎత్తున రామాయంపేట పట్టణంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హనుమంతున్ని ఆదర్శంగా తీసుకోవాలని, రామరాజ్యం స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మెదక్ డివిజన్ బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి వైద్య శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యానం సభికులను అలరించింది. కార్యక్రమ అనంతరం సభకు వచ్చిన వారందరికీ మహాఅన్నదానం నిర్వహించారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**వర్గల్, మార్చి 28 (ప్రభాతవార్త):** పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని చాంద్‌కాన్‌మక్త, చౌదరిపల్లి, మైలారం గ్రామాల ఎంపిటిసి మేదిని సజనిత బిక్షపతి పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన పోషన్ అభియాన్ మాసోత్సవాలలో భాగంగా పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సజనిత మాట్లాడుతూ చిరుధాన్యాలలో పోషక పదార్థాలు ఎక్కువ ఉంటాయని తెలిపారు. చిన్నారులు, గర్భిణీ స్త్రీలు ఎక్కువగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీల కనకయ్య, వార్డు సభ్యులు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**కొందుర్గు, మార్చి 28, (ప్రభాతవార్త) :** భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని పటిష్టపర్చాలనిఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జీఎం పటేల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల ఆత్మీయ సమ్మేళనంలో ఆయనతో పాటు పార్టీ ఇంఛార్జీ ఎల్.వి.రమణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం ఆవిర్భావించి ఉద్యమం చేయగా ప్రజలు రెండు సార్లు విజయం అందించారన్నారు. పేదలకు సహాయం చేయాలనే ఆశయంతోనే ముఖ్యమంత్రి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణాను మోడల్ రాష్ట్రంగా తయారు చేశారని కొనియాడారు

## 'పది' పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**

**సంగారెడ్డి, మార్చి 28 ప్రభాతవార్త:** జిల్లాల్లో ఏప్రిల్ 3 నుండి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహాణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్.శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై విద్య, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.శరత్ మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో పరీక్షల నిర్వహణకు 118 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 21,413 మంది విద్యార్థులు పరీక్షాలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 నుండి మద్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకునేలా సూచించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలికవసతులు ఏర్పాటుచేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. పరీక్షల రోజుల్లో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసేలా యా ఏరియాల ఏఈలకు ఆదేశాలు ఇవ్వాలని, వారి ఫోన్ నెంబర్లను ఎంఈఓలకు అందించాలని విద్యుత్ శాఖ అధికారికి తెలిపారు. పరీక్ష కేంద్రాలు, స్టోరేజ్ పాయింట్స్ వద్ద, బల్క్ స్టోరేజీ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్‌శాఖ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో మంచినీరు, టాయిలెట్స్, సరైన వెలుతురు ఉండేలా చూడాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా రూట్ల వారిగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వాణి విశ్వనాథ్, ఇంచార్జీ జిల్లా విద్యాధికారి విజయ, అసిస్టెంట్ ఎగ్జామినేషన్స్ అధికారిని మణిదీపిక, జిల్లా సైన్స్‌అధికారి విజయ్‌కుమార్, డిటిఓ కవిత, డిఎస్‌పిలు, విద్యుత్, పోస్టల్, టిఎస్ ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

### మహానీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**సంగారెడ్డి, మార్చి 28 ప్రభాతవార్త:** డాక్టర్ బాబు జగ్గీవన్‌రామ్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవాలను పండుగలా జరుపుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాలు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో వచ్చే ఆయా మహానీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా పండుగలా నిర్వహించుకుందామని అందుకు అందరూ సహకరించాలని కోరారు. భావితరాలకు మహానీయుల జీవిత చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్సవ వేదికల వద్ద షామియానాలు, త్రాగునీరు తదితర ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహానీయుల జయంతుల సందర్భంగా జిల్లాలోని అన్ని వసతి గృహాలలో విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, పాటల పోటీలను నిర్వహించాలని సంబంధిత అధికారు లకు సూచించారు. అదే విధంగా విద్యార్థులచే స్కాంస్కృతిక కార్యక్రమాలను, టిఎస్ఎస్ కళాకారులతో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్‌పి వాణి విశ్వనాథ్, షెడ్యూల్ కులాల అభివృద్ధి, బీసీ సంక్షేమ అధికారి ఫిరంగి, డిఎస్‌పి రవీందర్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సాగునీటి రంగ అభివృద్ధికి సర్కార్ పెద్దపీట : ఎంపిపి

**వర్గల్, మార్చి 28 (ప్రభాతవార్త):** చెరువులు, కుంటల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం మరమ్మతులకు నిధులు వెచ్చిస్తున్నట్లు ఎంపిపి జాలిగామ లతా రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మజీద్‌పల్లి గ్రామంలోని బోయినమ్మ చెరువు మరమ్మతు పనులకు సర్పంచ్ బబ్బూరి లతాశివరాంగౌడ్, ఇరిగేషన్ ఏఈ గురుప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు బోయినమ్మ చెరువు మరమ్మతు కోసం రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు స్పష్టం చేశారు. ఈ నిధులతో చెరువు కట్ట, మత్తడి మరమ్మతులు చేయడంతో పాటు ముళ్ళ పొదలను తొలగించి పూడిక తీయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా గోదావరి జలాలతో చెరువులు, కుంటలను నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాచగిరి ఆలయ పాలకమండలి మాజీ సభ్యుడు గుడాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరి దేవాలయంలో హుండీ లెక్కింపు

**వర్గల్, మార్చి 28 (ప్రభాతవార్త):** శ్రీ నాచగిరి లక్ష్మీనృసింహ్మస్వామి దేవాలయంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ కార్య నిర్వహణాధికారి కట్ట సుధాకర్‌రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా సహాయ కమిషనర్ శివరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత 96 రోజులకు సంబంధించిన హుండీని లెక్కించడం జరిగిందని తెలిపారు. ఇందులో రూ.23 లక్షల 20వేల 210 రూపాయల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రంగారావు, ఎంపిటిసి వెంకటేష్‌గౌడ్, ఆలయ సిబ్బంది మరియు రాధికా సేవా సమితి, అన్నపూర్ణ సేవా సమితి, సత్యసాయి సేవా సమితి, ఆనంద్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణులు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి : సర్పంచ్

**అక్కన్నపేట, మార్చి 27,ప్రభాతవార్త :** గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సర్పంచ్ అశ్వినిహేమునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పంతుల్‌తండా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకపక్షం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హాజరై మాట్లాడుతూ బాలింతలు, చిన్నపిల్లలు, గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేణుక, టీచర్ జ్యోతి, రాజేశ్వరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్ఐ

**నంగునూర్, మార్చి 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాజగోపాల్ పేట పోలీసు స్టేషన్‌కు ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఎల్ రాజుగౌడ్ మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దీలిప్ నాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఫ్రెండ్లీ పోలీసు అమలుపరుస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షణ చేస్తూ ఎవరైనా చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకారం అందించాలన్నారు.

**పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : ఎస్ఐ**

మండల పరిధిలోని అయా గ్రామాల్లోని పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని రాజగోపాల్‌పేట ఎస్ఐ ఎల్ రాజుగౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అక్కనపల్లి అదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన సదస్సులో అయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జీవితంలో పదో తరగతి తొలిమెట్టు లాంటిదని విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలన్నారు. విద్యార్థులు తెలిసి తెలవని వయస్సులో అనేక తప్పులు చేస్తున్నారని అలా కాకుండా క్రమశిక్షణతో చదివి మంచి జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎంఆర్ఎఫ్ : ఎంపిపి

**తొగుట, మార్చి 28, ప్రభాతవార్త :** పేదలకు వరంలాంటిది సిఎంఆర్ఎఫ్ అని వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాన్గల్ గ్రామానికి చెందిన బాలయ్యకు మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సహాయంతో మంజూరు వచ్చిన సిఎంఆర్ఎఫ్ చెక్కు రూ. 25 వేలు మంగళవారం లబ్దిదారునికి అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమల చంద్రారెడ్డి, ఎఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సరినేని గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ బొడ్డు నర్సింలు, నాయకులు మల్లేశం, బ్రాహ్మనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చౌదారంలో ఫ్రెండ్లీ పోలీసుపై అవగాహన

**చిన్నకోడూరు, మార్చి 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చౌదారంలో మంగళవారం ఫ్రెండ్లీ పోలీసుకార్యక్రమంలో భాగంగా ఎస్ఐ శివానందం ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు అంటే అనవసరంగా భయపడాల్సిన అవసరం లేదన్నారు. పోలీసులు ప్రజలతో కలిసి మెలిసి ఉంటారని తెలిపారు. ప్రజలకు సమస్యలు వచ్చినప్పుడు నేరుగా పోలీసు స్టేషన్‌కు వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడమే తమ ధ్యేయమన్నారు. మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఇలాగే సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంద్యాల అనిత బాలయ్య, వార్డు సభ్యులు, పోలీసు సిబ్బంది, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు తోడ్పాటునిస్తుంది

**-ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్**

**మర్కుక్, మార్చి 28 (ప్రభాతవార్త):** ఆపదలో ఉన్న నిరుపేదలకు సిఎం సహాయనిధి తోడ్పాటునిస్తుందని మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు రాజమైన కృష్ణయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన లింగాల బాలమణికి మంజూరైన రూ. 60 వేల సిఎం సహాయనిధి చెక్కును ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రిబాల్‌నర్సయ్య, ఏఎంసి డైరెక్టర్ పత్తి బాబుయాదవ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బి.మహేష్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి**

**కొండపాక, మార్చి 28, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం సిర్సనగండ్ల ఉన్నత పాఠశాలలో క్రియేటివ్ టీచర్స్ అసోషియేషన్, సిద్దిపేట వాసవి క్లబ్ సంయుక్తధ్వర్యంలో తోడుపునూరి సంతోష్ సహాకరంతో 60 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి పాఠశాలకు, ఊరుకు మంచి పేరు తెవాలని కోరారు. టీచర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు లింగ శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకరాదన్నారు. తోడుపునూరి కృష్ణవేణి, వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత ప్రసాద్‌లు మాట్లాడుతూ విద్యార్థులు ఒక గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని చేరుకోవడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ నేతలు అర్వపల్లి హరికిరణ్, చకిలం రవి శంకర్, కవిత, తాళ్ళ శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ కనకయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మంపల్లిలో...**

అదేవిధంగా ఖమ్మంపల్లి ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కూమరుడు యాటేల్లి ఈశ్వం సహాకరంతో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని సర్పంచ్ యాటేల్లి యాదవ్వ, ఎంపిటిసి పెద్దసాయిగారి యాదగిరి విద్యార్థులకు అందించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ పదవ తరగతిలో 10 జిపిఎ సాధించి తల్లిదండ్రుకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తెవాలని సూచించారు. వాస్త్రీయ దృక్పదన్ని అలవార్చుకొవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతి, ఉపాధ్యాయులు రామేశ్వర్‌రెడ్డి, దేవయ్య, బాలరాజు, రవి, అంజయ్య, రమేష్, పద్మ, రవీందర్‌రెడ్డి, భూపతిరెడ్డి, పుష్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనికి వెళుతూ మహిళ మృతి

**బెజ్జంకి, మార్చి 28, ప్రభాతవార్త :** ఉపాధి హామీ పనికి వెళ్తూ అకస్మాత్తుగా కుప్పకూలి మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన రావుల లక్ష్మీ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండేదని రోజులాగే యథావిధిగా గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులకు వెళ్తూ అకస్మాత్తుగా నెలపై పడిపోయి అపస్మారక స్థితికి వెళ్లడంతో స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ పట్టణానికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. బాధిత కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌రాజ్ తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**పెద్దశకరంపేట, మార్చి 28 ప్రభాతవార్త:** పట్టణ శివారులోని రేగోడ్ వెళ్లే దారిలో పొట్టోళ్ల బాయిలో గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభించినట్లు ఎస్ఐ బాలరాజు మంగళవారం సాయంత్రం తెలిపారు. ఈ గుర్తు తెలియని వ్యక్తి 35 సంవత్సరాల వయస్సు కలిగి ఉంటాడని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతదేమాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు.

## తప్పిపోయాడు-కుళ్లిపోయి శవంగా దొరికాడు

**పాపన్నపేట, మార్చి 28, ప్రభాతవార్త:** ఇంటి నుంచి కనిపించకుండా పోయిన యువకుడు కుళ్లిపోయిన శవంగా లభ్యమయిన సంఘటన తమ్మాయ్యపల్లి గ్రామ శివారులో లభ్యమైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... మండల పరిధిలోని దూమ్లు గిరిజన తండాకు చెందిన ధరావత్ శ్రీకాంత్ (25) ఈ నెల 23వ తారీఖున ఇంటి నుంచి బయటకుపోయిన తిరిగి ఇంటికి రాకుండాపోయాడు. ఇంటి నుంచి వెళ్లిన శ్రీకాంత్ కోసం కుటుంబ సభ్యులు వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. మంగళవారం తమ్మయ్యపల్లి గ్రామ శివారులో కుళ్లి పోయిన స్థితిలో ఓ శవం కానరావడంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పరిశీలించగా ధరావత్ శ్రీకాంత్‌దిగా గుర్తించామన్నారు. శ్రీకాంత్‌కు ఫీట్స్ రావవడంతోనే మృతి చెందిఉంటాడని ఎస్ఐ అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ వివరించారు.

# బిఆర్ఎస్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి

**కొమురవెల్లి, మార్చి 28, ప్రభాతవార్త :**
బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం రాజీవ్ రహదారిపై మల్లన్న పాత కమాన్ నుంచి మల్లన్న క్షేత్రం వరకు రూ. 10 కోట్ల 32 లక్షలతో చేపట్టిన డబుల్ రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి ఎంపిపి తలారీ కీర్తన కిషన్, జడ్పీటిసి సిద్దప్ప, మల్లన్న అలయ చైర్మన్ గీస భిక్షపతితో కలిసి ప్రారంభించారు. అనంతరం 38 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేయడంతోపాటు 38 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం పట్టాలు అందజేసి ఇండ్లలోకి వెళ్లి కుటుంబ సభ్యులతో ముచ్చాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ సిఎం కెసిఅర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకుపోతుందన్నారు. గతంలో ఎప్పుడు జరగని అభివృద్ధి సిఎం కెసిఅర్ నాయకత్వంలో 8 ఏళ్లలో జరిగిందన్నారు. కొంత మంది పనిగట్టుకొని అర్థం పర్థం లేకుండా అరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు అడిగితే తెలంగాణలో ఉచిత పథకాలు బంద్ చేయాలని బిజెపినాయకులు అర్థం పర్థం లేకుండా వ్యాఖ్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్న బిఆర్ఎస్ సర్కారు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సుంకరి మల్లేశంగౌడ్, కాయిత రాజేందర్‌రెడ్డి, సార్ల లతాకిష్టయ్య, సద్ది కృష్ణారెడ్డి, బచ్చల సాయిమల్లు, మల్లన్న అలయ ధర్మకర్తలు నర్ర రఘువీరారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని నర్సింహులుగౌడ్, ఎఎంసి డైరెక్టర్ పూడెం గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్‌లో శ్రీరామ నవమికి సర్వం సిద్ధం

**ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డి**

ఖైరతాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: పలు అసోసియేషన్ల, సేవా సంస్థల, సంఘాల, బస్తీల, కాలనీలలో అంగరంగవైభవంగా జరుపుకునేందుకు శ్రీరామనవమికి సర్వ సిద్ధం చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డి స్వాగతించనున్నారు. ఖైరతాబాద్, చింతల్ బస్తీ, లక్ష్మీనగర్, తదితర ప్రాంతాలలో శ్రీరామనవమిని ఘనంగా జరుపుకుంటామని గతంలో కరోనా ప్రభావం ఉండడంతో అట్టహాసంగా జరుపుకోలే కపోయామని వారంటున్నారు. శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే కార్పొరేటర్‌తో పాటు, మాజీ కార్పొరేటర్లు స్థానికంగా పెద్దలు మహోత్సంలో పాల్గొంటారని ఇంకొందరు సూచిస్తున్నారు. నియోజకవర్గం, డివిజన్‌ల, ప్రాంతాలలో శ్రీరా మనవమి కల్యాణ మహోత్సవం జరుగుతాయని వారంటున్నారు.

## ప్రజలకు సుస్థిరపాలన అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం: పి.విజయారెడ్డి

ఖైరతాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: ప్రజలకు సుస్థిరపాలన అందించేది ఒక్క కాంగ్రెస్ మాత్రమేనని, ఎక్కడ చూసినా స్థానికంగా మహిళలు తమను స్వాగతిస్తున్నారని, వారి సమస్యలు చెబుతున్నారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పి.విజయారెడ్డి పేర్కొంటున్నారు. బస్తీల, కాలనీలలో సుడిగాలిలా 'హాత్ సెహాత్ జోడోయాత్ర' అంటూ పాదయాత్రను కొనసాగిస్తున్నారు. ఎవరెన్ని విమర్శలు చేసిన పాత రోజులు మళ్లీ రాబోతున్నాయని కొందరు మహిళలు బాహటంగా చెబుతున్నారు. కేవలం మహిళలే కాకుండా స్థానికంగా కువత, నిరుద్యోగులు కాంగ్రెస్ అభిమానులు ముందుకువస్తున్నారని పి.విజయారెడ్డి సూచిస్తున్నారు. అంతటా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఉదయం, సాయంత్రం వేళల్లో అందరిని కలుసుకుంటున్నట్లుగా ఆమె వివరిస్తున్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను అందించినపుడే భవిష్యత్తులో రాణించగలుగుతారు



మధురానగర్‌లో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

యూసుఫ్‌గూడ, మార్చి 28, ప్రభాతవార్త : చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అందించినపుడే భవిష్యత్తులో రాణించగలుగుతారని శ్రీనిది విశ్వభారతి హైస్కూల్ డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్ అన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో గ్రాడ్యువేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో డాక్టర్ నల్లపాటి వెంకటేశ్వరరావు, మంగలారపు లక్ష్మన్, అజస్టీన్, వరప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో యుకెజి విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అందరిని అలరించారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు పేర్‌వెల్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గీత, వైస్ ప్రిన్సిపల్ విమల, రాజేశ్వరి, అనితారావత్, కోఆర్డినేటర్ సాయిరామ్, స్వాతి, శ్రీలక్ష్మీ, విజయలక్ష్మీ, పూజ, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## బోర్డు ప్రాంతాల అభివృద్ధికి కృషి: రామక్రిష్ణ



5వ వార్డు వాసవి కాలనీలో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. మంగళవారం 5వ వార్డులోని వాసవి కాలనీలో లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యురాలు జె.అనురాధ రామక్రిష్ణ, వాసి కాలనీ ప్రతినిధులు పి.శంకర్, కె.లక్ష్మణ్ రావ్,రాధాక్రిష్ణ, మనోజ్, శ్రీకాంత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి చేయూత



విద్యార్థికి ఆర్థిక సహాయాన్ని అందించిన రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 28, ప్రభాతవార్త : తల్లిదండ్రులు లేని కరీంనగర్‌కి చెందిన నిరుపేద విద్యార్థి ఉన్నత చదువుల నిమిత్తం కూకట్‌పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, టిటిడీ బోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆర్థిక సహాయాన్ని అందజేసి చేయూతనిచ్చారు. కుటుంబ పరిస్థితి వివరించగా అతనికి ఆర్థిక సహాయం అందజేశారు. తనకు చిన్న వయసు ఉన్నప్పుడు తల్లితండ్రులను కోల్పోయారని కష్టపడి గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఎంబీఏ చదువుకి ఆర్థిక ఇబ్బందులు ఏర్పడటంతో మంగళవారం వడ్డేపల్లి దృష్టికి తెలిసిన వ్యక్తి తీసుకురావడంతో పరిస్థితిని వివరించగా వెంటనే స్పందిచన వడ్డేపల్లి ఆర్థిక సహాయం చేసి బాగా చదువుకొమ్మని ఇతర విద్య ఖర్చులకు ఏదయినా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు చేసిన సహాయానికి నిరుపేద విద్యార్థి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 31 నుంచి ఏప్రిల్ 3వరకు విద్యశ్రీ ఎక్స్‌పో

బేగంబజార్,మార్చి 28ప్రభాతవార్త: విద్యాశ్రీ ఎక్స్‌పో-2023 ఎగ్జిబిషన్ ఈనెల31 నుంచి ఏప్రిల్ 3వ తేది వరకు భారీ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు విద్యాశ్రీ హైస్కూల్ చైర్మన్ శ్యామ్ వెరా, డైరెక్టర్ సునీతా శ్యాంవేరాలు తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లా దుతూ విద్యశ్రీ ఎక్స్‌పో-2023 బ్రోచర్‌ను ఆవిష్కరించారు.10వ తరగతి వరకు గల చదివిన పాఠ్యాంశాలనుండి సేకరించిన సుమారు 500 రకాలు ప్రదర్శనలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాక్స్,సైన్స్ పాఠ్యాంశాల నుండి సేకరించిన వాటిని విద్యార్థులు ప్రదర్శనలో ఉంచుతారన్నారు. జియాగూడలోని నిరుపేద కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని విద్యాఅభివృద్ధి కొరకు విద్యశ్రీ లక్ష్మీ భూమా ఫౌండేషన్ ఏర్పాటు చేసిన నిరుపేద విద్యార్థులకు స్కాలర్‌షిపులను అందచేయడం జరుగుతుందన్నారు. ఉచిత కంప్యూటర్‌శిక్షణ,స్పెషల్ ట్యూషన్లు, అన్ని సౌకర్యాలతో ఆహ్లాద కరమైన వాతావరణంలో విద్యా భోదనలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు.

## పంట పొలాలపై విద్యార్థులకు పరిశోధన



పంట పొలాల్లో పరిశోధన చేస్తున్న విద్యార్థులు

నిజాంపేట్, మార్చి28 ప్రభాతవార్త: వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్య డా.లామ్ ప్రసాద్, డా.నర్రా ధనలక్ష్మీ మాట్లాడుతూ వ్యవసాయరంగానికి దోహదం చేసే పరిశోధన పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా తమ పరిశోధనలో కృత్రిమ మేధ,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్లు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పంట పొలాల్లో పంట ఆరోగ్యాన్ని అంచనా వేయవచ్చున్నారు. డ్రోన్ ద్వారా వందల హెక్టార్ల పంటని ఒకేసారి చిత్రాలను తీసి వాటిని విశ్లేషించి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయా రైతుల సెల్‌ఫోన్లకు సందేశం పంపే విధంగా తమ పరిశోధన పని చేస్తుందని ముఖ్య పరిశోధకులు డా.పద్మశ్రీ వివరించారు. జై జవాన్, జై కిసాన్, జై అనుసంధాన్ ప్రభుత్వ నినాద స్ఫూర్తితో తాము ఈ పరిశోధన పూర్తి చేశామని, ఈ పరిశోధనకు ఆర్థిక సహకారాన్ని అందించిన తెలంగాణ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక సమితికి,కృషి విజ్ఞాన కేంద్ర,విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్‌లోనూ తమకు సహాయ సహకారాలందించిన శాస్త్రవేత్తలు, కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మానసిక దివ్యాంగులను తోడ్పాడునందించాలి



రాధాకృష్ణనగర్‌లో గణామాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారిశక్తి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాధవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, మార్చి 28, ప్రభాత వార్త : మానసిక దివ్యాంగులను చిన్న చూపుతో చూడకుండా వారికి తగిన విధంగా తోడ్పాటు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. రాధాకృష్ణ నగర్‌లో సెయింట్ ఐజాక్ అండెంట్ హైస్కూల్‌లో గిఫ్ట్ ఏ నీడ్ అండ్ మేక్ స్మైల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణామస్ ప్రత్యేక పాఠశాల, నారిశక్తి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలక ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగవైకల్యం ఉన్న వారిని మనలో ఒకరిగా చూడాలని అన్నారు. గణామాస్ ఫౌండేషన్ అంగవైకల్యం ఉన్న వారికోసం చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. తమవంతు వారికి అండగా నిలుస్తూ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర వికలాం గుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ అంగవైకల్యం మనిషికే కానీ మనసుకు కాదన్నారు. అనంతరం గణామాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టుశిక్షణ నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్లను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎండి గౌసుద్దీన్, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు, రామరావునగర్ అధ్యక్షులు నాగుల సత్యం, గణామాస్ ఫౌండేషన్ వ్యవ స్థాపక అధ్యక్షురాలు కల్యాణి మద్దినేని, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, యోగిరాజు స్వామి, రామకృష్ణ, రంగస్వామి, బాలవేణి లాజరస్ పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట బస్టాండ్‌ను ఏర్పాటు చేయాలి



జగద్గిరిగుట్ట బస్టాండ్ వద్ద స్థానికులతో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల,మార్చి28 ప్రభాతవార్త: మోసపూరిత హామీలతో రెండు సార్లు గెలిచిన ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌కు రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ది చెబుతారని మాజీ ఎమ్మెల్యే,బీజేపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి జగద్గిరిగుట్ట బస్టాండ్‌ను కూన శ్రీశైలంగౌడ్ బీజేపి నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ 2014,2018, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జగద్గిరిగుట్టలో ఆధునిక బస్టాండ్‌ను ఏర్పాటు చేస్తామని మోసపూరిత హామీలతో కె.పి వివేకానంద్ రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడని ఎద్దెవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన వాగ్దానాలు నీటిపై మూటలని,ఇప్పటి వరకు ఒక్క వాగ్దానాన్ని కూడా బీఆర్ఎస్ నాయకులు అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు జేకే శేఖర్ యాదవ్, పున్నారెడ్డి, మోతె శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ పాదయాత్ర



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 28 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు నుంచి లక్ష్మీగూడ కనెక్టింగ్‌లో అభివృద్ధి పనులలో భాగంగా నూతన భూర్భ డ్రైనేజీ వ్యవస్థ సమస్య,నూతన సిసిరోడ్లు,నాలాపై స్లాబ్ నిర్మాణ పనులు తదితర మౌళిక సదుపాయల కల్పన కోసం డివిజన్ కార్పొరేటర్ మంగళవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించారు.ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్ధన్,నాయకులు పాండు యాదవ్,బబ్లూ,అడికె శివ,సుబ్బారెడ్డి,దామోదర్,బాబురావు ,రాధాకృష్ణ,రఘు,సునీల్,వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్‌తో పాటు జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి : మంత్రి తలసాని



కంటోన్మెంట్ బిఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని, మర్రి రాజశేఖర్ రెడ్డి, దాసోజ్ శ్రావన్

కంటోన్మెంట్,మార్చి 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఆదర్శ నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కంటోన్మెంట్ నియోజకవర్గం ముఖ్య నాయకులతో సమన్వయ కమిటీలో సమావేశంలో మంత్రి తలసాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందని, ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల పరిష్కార విషయంలో తాను అండగా ఉంటామన్నారు. నియోజకవర్గంలో ఆత్మీయ సమావేశాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి దాసోజ్ శ్రావన్ కుమార్, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ నాయకులు మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు గజ్జెల నాగేశ్, డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మన్నె క్రిషాంక్, దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు లాస్య నందిత, నివేదిత, బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ హారిక ఆనంద్ గౌడ్, మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ ఆకులరూప, మాజీ బోర్డు సభ్యులు పాండుయాదవ్, లోకనాధం, ప్రభాకర్, భాగ్యశ్రీ, పెద్దాల నర్సింహా, నర్సింహ్మా ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్లు నారాయణ, దేవులపల్లి శ్రీను, భాస్కర్ ముదిరాజ్, బిఆర్ఎస్ నేతలు ఆకుల హరిక్రిష్ణ, పనస సంతోష్, ముప్పిడి మధుకర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి: ఎమ్మెల్యే వివేకానంద్



విద్యార్థులతో ఏసీపీ కడారు వెంకట్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు

బాలానగర్ జోన్ ప్రతినిధి, మార్చి 28 ప్రభాతవార్త: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ కోరారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దూంనగర్ భగత్‌సింగ్ మార్గ్‌లో గల శ్రీ సాయి విద్యానికేతన్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ డే స్పోర్ట్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఆయనతోపాటు ఏసీపీ కడారు వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్, ఏసీపీ వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో అత్యుత్తమ ఫలితాలు సాధిం చడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. నేటి బాలురే రేపటి పౌరులు అని, దేశ అభ్యున్నతిలో భాగస్వాములై ఈ దిశలో విద్యార్థులు ముందుకు వెళ్ళాలన్నారు. క్రీడల్లో రాణిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు వస్తాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు బహుమతులను అందచేశారు. స్థానిక కార్పొరేటర్ జగన్ మేడ్చల్ ట్రస్మ అధ్యక్షుడు కె.రామేశ్వర్‌రెడ్డి, యాదాద్రి జిల్లా బిజెపి నాయకుడు ఏనుగు జితేందర్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్, మేడ్చల్ జిల్లా ట్రస్మ ఉపాధ్యక్షులు బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడంతోపాటు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా తమ పాఠశాల అధ్యాపక బృందం నిరంతరం పాటుపడుతున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ శోభారాణి,వినోద్‌కుమార్, దయాకర్, నర్సింహులుగౌడ్, ప్రవీణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణవేణి, భాగ్యరేఖ, మల్లేశ్వరి, రజిత, ప్రశాంతి, ఫాతిమా, లక్ష్మీ, ప్రసన్న, సుభాషిణి, సాజిత తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలపై అవగాహాన పెంపొందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ లేబర్ కమిషనర్ హెచ్‌కె.నాగు, మధుసూధన్ తదితరులు

హైదరాబాద్, మార్చి 28,ప్రభాతవార్త: కార్మిక చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహాన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ప్రైవేట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పేర్కొంది. ఈమేరకు మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు జి.మధుసూధన్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రిటైర్డ్ లేబర్ కమిషనర్ హెచ్‌కె నాగు, మాజీ బార్‌కౌన్సిల్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ కవిత,పద్మాచారి, సాయికాంత్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితం కావడం ప్రైవేట్ రంగం విపరీతంగా పెరుగుతుండటంతో కార్మికుల పరిస్థితి కడు దయనీయంగా మారిందని అన్నారు. చాలీచాలని వేతనాలు, సమయపాలన లేని పనిగం టలు, చట్టబద్ధంగా అమలు చేయాల్సిన పథకాలు అమలు చేయలేకపో వడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కార్మికలకు జరు గుతున్న అన్యాయాలపై తమకు ఫిర్యాదుచేస్తే అది ఖచ్చితమైందని నిర్ధా రించుకున్నాక అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## సర్వీసు రోడ్డు, ప్రధాన రహదారి నిర్మాణానికి వినతి

సరూర్‌నగర్, మార్చి 28 ప్రభాతవార్త: మహేశ్వరం, ఎల్‌బినగర్ నియోజకవర్గాల సరిహద్దుల్లో ఉన్న కర్మన్‌ఘాట్ రింగ్ రోడ్డులోని టికెఆర్ కాలేజీ కమాన్ నుండి మంద మల్లమ్మ చౌరస్తా వరకు ఉన్న సర్వీసు రోడ్డు, అదే విధంగా గాయత్రీనగర్ చౌరస్తా నుండి కర్మన్‌ఘాట్‌కు వెళ్లే ప్రధాన రోడ్డును నిర్మించాలని కోరుతూ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీ సంఘాల ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. మంత్రి, సబిత ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఫెడరేషన్ నాయకులు ఎల్‌బినగర్ జోనల్ కమీషనర్ పంకజను కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేశారు.

## భగాయత్‌కాలనీలకు కొత్త సివరేజీ లైన్లు : శ్రీవాణి

ఉప్పల్, మార్చి 28 ప్రభాతవార్త : రామంతాపూర్ భగాయత్ కాలనీలకు కొత్త సీవరేజీ లైన్ల సదుపాయం కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పేర్కొన్నారు. ఈ మేరకు జలమండలి సిజిఎం సుజాత, జిఎం సంతోష్‌కుమార్, డిజిపి స్వామి తదితరులతో కలిసి బాల కృష్ణకాలనీ, సాయికృష్ణకాలనీ, శ్రీనగర్‌కాలనీ, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. భగాయత్ కాలనీలలో కొత్త సివరేజీ లైన్లు ఏర్పాటు చేయడంలోపాటు మంచినీటి సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.అన్ని కాలనీలలో కొత్త పైప్‌లైన్లు వేసేందుకు అంచనాలు రూపొందించాలని, త్వరలోనే పనులు ప్రారంభిచాలని సూచించారు. పనులకు అమోదం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, నేతలు రేవు నరసింహా, కాలనీవాసులు మహేశ్వర్‌రెడ్డి, పడిగం నగేష్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమాన్ని బిజెపి గమనించాలి : మంత్రి సబితాఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, మార్చి 28 ప్రభాతవార్త: తెలంగాణలో సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని కాపాడుకోవాలనీ లేని పక్షంలో రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలాగా అవుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న కెసిఆర్‌ను ఆయన కుటుంబాన్ని విమర్శించడమే బిజెపి పనిగా పెట్టుకొని కాలం గడుపుతున్నదని ఎద్దేవా చేశారు. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లోని ప్రజా సంక్షేమం తెలంగాణలో కెసిఆర్ నాయకత్వంలో జరుగుతున్న ప్రజా సంక్షేమాన్ని ఆ పార్టీ నాయకులు ఒక సారి గమనించాలని సబితారెడ్డి హితవు పలికారు.

## భక్తిశ్రద్ధలతో చండీహోమం



చిక్కడపల్లి, మార్చి 28 ప్రభాతవార్త: భక్తులు తిలకిస్తుండగా, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల వారి కల్యాణం, హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ఛండీహోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, ఈవో మూచర్ల దేవనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ టి.రామకృష్ణ, రమణ, మురికి గణేష్, పద్మ బాసాని, అర్చకులు బుగ్గాలక్షీపతిశర్మ, కందాళ వెంకటాద్రి, కె.కృష్ణమూర్తి, పురుషోత్తమచారి, ఎస్‌బివిఎస్.ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. 29న రుద్రహోమం, 30న శ్రీరామనవమి సందర్భంగా సీతారాములవారి కల్యాణం ఉంటుందన్నారు. 31న శ్రీరామపట్టాభిషేకం, ఏప్రిల్ 1న నవగ్రహ హోమం, 2న ఆదిత్యహృదయం హోమం, 3నగురు దత్తాత్రేయ దక్షిణామూర్తి రుద్ర మృత్యుంజయ హోమం, 4న హనుమత్ కార్యసిద్ది హోమం, 5న హనుమవ్రతం, 6న హనుమాన్ జయంతి, 7న సీతారాము కళ్యాణం ఉంటుందన్నారు. భక్తులు అధికసంఖ్యలో ఆయా కార్యక్రమాలో పాల్గొని స్వామికృపకు పాత్రులు కావాలని కోరారు.

### బాగ్‌లింగంపల్లి షిరిడిసాయిబాబా ఆలయంలో సీతారాముల కల్యాణం

చిక్కడపల్లి, మార్చి 28 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి షిరిడి సాయిబాబా దేవాలయం నిర్మాణ సమితి(ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా 30న సీతారామ కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు ఆలయం వ్యవస్థాపక వైస్‌చైర్మన్ పెదోళ్ళ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్మరాజ్‌గౌడ్ వివరించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఈ కళ్యాణ క్రతువు జరుగుతుందని, ఈ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామికృపకు పాత్రులుకావాలని కోరారు.

## అరుదైన వ్యాధికి విజయవంతమైన చికిత్స

నిజాంపేట్, మార్చి 28 ప్రభాతవార్త: సనా అనే బాలిక తీవ్రమైన దగ్గు, ఆయాసంతో బాధపడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని మమతా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అడ్మిట్ అయింది. ఆక్సిజన్‌శాతం 80కి పడిపోవడంతో సనాని పరీక్షించిన వైద్యులు వెంటిలేటర్ సహాయంతో ఆక్సిజన్‌ను అందించి చికిత్స ప్రారంభించారు. ఆసుపత్రి వైద్యులు సనాకు సిటిస్కాన్, ఎబిజి పరీక్షలు నిర్వహించి న్యూమోనియా వ్యాధి సోకినట్లు నిర్ధారించి రెండు రోజుల పాటు యాంటీ బయోటిక్స్ అందించిన ఆరోగ్యం మెరుగుపడలేదు. దీంతో ఆసుపత్రి పల్మనాలజిస్ట్ బ్రాంకోస్కోపీ పరీక్ష నిర్వహించడంతో కాండిడా ట్రోపికాలిస్ అనే ఫంగస్ ఇన్‌ఫెక్షన్, వీఆర్ఈ అనే బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ ఊపిరితిత్తుల్లో ఉన్నట్లు గుర్తించారు. యాంటీ ఫంగల్ యాంటీ బయోటిక్స్ అందించడం వల్ల వారం రోజుల తరువాత సనా వెంటిలేటర్ నుంచి బయటికి వచ్చిందని మమతా ఆసుపత్రి పల్మ నాలజిస్ట్ వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫంగల్ ఇన్‌ఫెక్షన్ రావడం చాల అరుదని, సనా తల్లిదండ్రులు సమయానికి తమ ఆసుపత్రికి తీసుకురావడం, తమ ఆసుపత్రి వైద్యులు సరైన సమయంలో వ్యాధిని త్వరగా గుర్తించి వైద్యం అందించడం వల్లే సనా ప్రాణాలతో బయట పడిందని తెలిపారు.

## శ్రీరామ నవమి, హనుమత్ జయంతి ఉత్సవాలను ఘనంగా ఏర్పాట్లు: ఈఓ శ్రీనివాసశర్మ

బేగంపేట మార్చి 28,ప్రభాతవార్త : సికింద్రాబాద్ ఎస్పీరోడ్డులోని శ్రీ హనుమాన్ ఆలయంలో శ్రీరామనవమి,హనుమత్‌జయంతిలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈ ఓ శ్రీనివాసశర్మ మంగళవారం తెలియజేసారు.ఈ సందర్భంగా ఆలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించి వివరాలను ఆయన వెల్లడించారు.ప్రతి ఏటా శ్రీరామనవమి, హనుమత్ జయంతి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తామని,ఈ ఏడాది కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయంలో ముందస్తు జాగ్రత్తగా పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి శ్రీరామ నవమి,హనుమత్ జయంతి లలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## సైన్స్ కళాశాలలో ఘనంగా మహిళాదినోత్సవం



మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, విసి ప్రొ.రవీందర్ యాదవ్

తార్నాక, మార్చి 28 ప్రభాతవార్త: ఓ.యూ ఎమెన్ కమిటీ ఆధ్వర్యంలో ఓ.యూ సైన్స్ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, మహిళా విసి ఎం.విజ్జులత, రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ, ప్రొ.బి.వీరయ్య, ప్రొ.మల్లేశంతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశంలో తొలి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపులే అని గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లుతున్నారని పేర్కొన్నారు. మహిళలు పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో రానిస్తున్నారని వారిని ప్రతి ఒక్కరు గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బిజ్యాని జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి రవి. కె.ఎస్.నాగ రాజారావు, టి.శివశంకర్, అక్బర్ బేగ్, పి.ప్రణిత, నీరజ, అనిత, వీర మణి, పద్మావతి, స్నేహలత, హైమావతి, సుహాసిని, జె.వరలక్ష్మి,పి.సుధ, భూలక్ష్మి, అరుణజ్యోతి, రాగిణి, సుశుప్న, రోసిలిన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బండ్లగూడ కార్పొరేషన్‌లో మంచినీటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నాము : మేయర్ మహేందర్‌గౌడ్



బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంక్ పనులను పరిశీలించిన మేయర్ మహేందర్‌గౌడ్, జల మండలి అధికారుల బృందం

నార్సింగి, మార్చి 28 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో మంచినీటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్, వెస్టర్న్ కాలనీ, గంధంగూడ ప్రాంతాలలో నిర్మితమవుతున్న ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను జల మండలి క్వాలిటీ కంట్రోల్ అధికారుల బృందంతో కలిసి మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ కిస్మత్‌పూర్‌లోని ఎర్రకుంట వద్ద నిర్మిస్తున్న ట్యాంక్ పూర్తయ్యిందని, ట్రయల్ కూడా చేయించామని తెలిపారు. వచ్చే 10.రోజుల వ్యవధిలోనే ఈ ట్యాంక్‌ను ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. అలాగే గంధంగూడలో నిర్మాణంలో ఉన్న ట్యాంక్ పైకిఎక్కి పనుల నాణ్యతను పరిశీలించామని తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నిత్యం జల మండలి అధికారులతో మాట్లాడుతూ బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌కు నీటి సరఫరాను పెంచి సరఫరా చేయిస్తున్నారని, ఫలితంగా నడి వేసవిలో సైతం నీటి ఇబ్బందులు తలెత్తడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జల మండలి జీఎం రవీందర్‌రెడ్డి, డిజిఎం మహేందర్ నాయక్, క్వాలిటీ కంట్రోల్ అధికారి జలీల్, మేనేజర్ నరేందర్,ఎలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిఖత్ జరీన్ విజయం గర్వకారణం : నరేంద్రరామ్

హైదరాబాద్, మార్చి 28,ప్రభాతవార్త: ఆదివారం ఢిల్లీలో జరిగిన రెండవ ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో వియత్నాంకు చెందిన న్గుయెన్‌రోటామ్‌పై 5-0తో విజయం సాధించి టైటిల్‌ను గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో మంగళవారం తమ బ్రాండ్‌అంబాసిడర్‌గా ఉన్న నిఖత్‌జరీన్‌ను లైఫ్‌స్పాన్ సిఈఓ నరేంద్రరామ్ అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో నిఖత్ జరీన్ విజయం సాధించడం గర్వకారణమని అన్నారు. నిఖత్ జరీన్ కృషి, ధృఢ సంకల్పం, పట్టుదల, అంకిత భావం ఫలించాయన్నారు. భవిష్యత్‌లోనూ నిఖత్‌జరీన్‌కు తాము అండగా నిలుస్తామని ఆయన పేర్కొన్నారు.